నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగులాంబ గద్వాల

బుధవారం 1 నవంబర్ 2023 | WEDNESDAY , NOVEMBER 1, 2023 | JOGULAMBA GADWAL | పేజీలు PAGES : 12

## ఈవీఎంలపై అవగాహన ఉండాలి

- పీవో, ఏపీవోలు విధుల పట్ల అలెర్ట్‌గా ఉండాలి
- ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ జరపాలి
- జాతీయ సమగ్రతను కాపాడాలి
- జోగులాంబ గద్వాల కలెక్టర్ వల్లూరు క్రాంతి

8

- గద్వాల నుంచి పోటీపై తొలగని అనిశ్చితి
- డీకే, జితేందర్ ఎవరికి వారే యమునా తీరే..
- గత ఫలితాలు వస్తాయో.. లేదోనన్న అనుమానం
- బీఆర్ఎస్ దూకుడుకు కమలంలో కల్లోలం

బీజేపీకి బీటలు పడుతున్నాయి. మొదటి విడుతలో కొందరికే టికెట్లు కేటాయించగా.. సీట్లు దక్కని వారిలో అసమ్మతి జ్వాల రాజుకున్నది. ఇంకా రెండో విడుత ప్రకటించకపోవడంతో ఉమ్మడి జిల్లాలోని ఆశావహుల్లో టెన్షన్ నెలకొన్నది. అయితే ఎవరన్నా ఇతర పార్టీల అసంతృప్తి నేతలు వస్తారేమోనన్న ఆశతో ఇంకా టికెట్లను ఖరారు చేయడం లేదు. అయితే ఏ ఒక్క నాయకుడు కమలం వైపు కన్నెత్తి చూడటం లేదు. ఉన్న బీసీ నేతలు సైతం పార్టీ పోకడ నచ్చక ఇతర పార్టీలకు జంప్ అవుతున్నారు. దీనికి తోడు పాలమూరు టికెట్‌ను మాజీ ఎంపీ కొడుక్కి కేటాయించడంతో సీనియర్లు ఖంగుతున్నారు. గద్వాల నుంచి పోటీపై ఇంకా అనిశ్చితి తొలగలేదు. ఇక డీకే అరుణ, జితేందర్‌రెడ్డి తీరు 'ఎవరికి వారే యమునా తీరే'.. అన్న చందంగా తయారైంది. ఓ వైపు బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తుండగా.. కమలంలో కల్లోలం మొదలైంది. గత ఎన్నికల ఫలితాలన్నా వస్తాయో.. లేదోనన్న అయోమయం క్యాడర్‌లో నెలకొన్నది.

*- మహబూబ్‌నగర్, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

# కమలం.. కకావికలం



- బీజేపీలో ఇంకా ఖరారుకాని టికెట్లు
- ఉమ్మడి జిల్లాలోని ఆశావహుల్లో టెన్షన్
- ప్యారాచూట్ నేతల కోసం ఎదురుచూపు
- కన్నెత్తి చూడని ఇతర పార్టీల నాయకులు
- కమలం నేతల పోకడ నచ్చక బీసీ నేతల జంప్
- పాలమూరు టికెట్ మాజీ ఎంపీ కొడుకుకు కేటాయించడంతో ఖంగుతున్న సీనియర్లు

వివరాలు 4లో..



ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కరచాలనం చేస్తున్న మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి

# గులాబీ జోష్

- బీఆర్ఎస్‌లోకి నాగం జనార్దన్‌రెడ్డి
- సీఎం కేసీఆర్ సమక్షంలో చేరిక
- రాజకీయ చతురతకు మారుపేరు..
- కందనూలులో ఇక కారుదే జోరు
- ఎన్నికల వేళ ప్రగతి ప్రదాత వ్యూహం
- మర్రి గెలుపు ఇక నల్లేరుపై నడకే..

4

మాజీ మంత్రి, సీనియర్ నేత డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ప్యారాచూట్ నాయకులకు టికెట్లు ఇస్తూ మోసం చేసిన కాంగ్రెస్ విధానాలపై భగ్గుమన్న ఆయన మంగళవారం సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. రాజకీయ చతురతకు మారుపేరుగా నిలిచిన సీనియర్ నేత గులాబీ గూటికి చేరడంతో కందనూలులో హ్యాట్రిక్ విజయం ఖాయం కానుండగా.. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి గెలుపు ఇక నల్లేరుపై నడకగా మారనున్నది. నాగంతో కలిసి నడిచేందుకు సిద్ధమని, ఆయన అనుచరులను తన సోదరుల్లా భావిస్తానని ఎమ్మెల్యే మర్రి స్పష్టం చేసిన విషయం విదితమే. నాగం బీఆర్ఎస్‌లో చేరకుండా చివరిదాకా ప్రయత్నం చేసిన కాంగ్రెస్ నాయకులకు ఈ నిర్ణయం అశనిపాతంలా మారింది. నాగం 'కారు' ఎక్కడంతో కాంగ్రెస్‌లో నిస్తేజం నెలకొనగా.. గులాబీ పార్టీలో జోష్ నెలకొన్నది.

*- నాగర్‌కర్నూల్, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ)*

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- గ్రామాల్లోకి వస్తే కాంగ్రెస్‌ను తరమండి
- జెడ్పీ చైర్‌పర్సన్‌గా అభివృద్ధి ఏం చేశారు?
- తల్లిప్రేమ కావాలా? సవతి తల్లి ప్రేమ కావాలా?
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- మల్దకల్ మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

8



గద్వాల మండలం పెద్దపల్లి గ్రామంలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

నడిగడ్డలో కాంగ్రెస్ కోటకు బీటలుపడ్డాయి. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ చెక్ పెట్టింది. 1952 నుంచి నియోజకవర్గంలో 16 సార్లు ఎన్నికలు జరగగా.. గద్వాల కోటపై కాంగ్రెస్ జెండా ఏడుసార్లు ఎగిరింది. 40 ఏండ్లు పాలించిన డీకే కుటుంబ పాలనకు ఫుల్‌స్టాప్ పెడుతూ కృష్ణమోహన్‌రెడ్డి గెలుపుతో 2018లో బీఆర్ఎస్‌కు అడ్డాగా మారింది. సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే బండ్ల అభివృద్ధిని పరుగులు పెట్టించగా.. సంక్షేమ సౌరభాలు పూయించారు. 70 ఏండ్లపాటు కుంటుబడిన ప్రగతిని కేవలం నాలుగున్నరేండ్లలోనే రూ.1,233 కోట్లతో చేసి నియోజకవర్గ రూపు రేఖలనే మార్చేశారు. నెట్టెంపాడ్ లిఫ్ట్‌తో 1.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుండగా గట్టు ఎత్తిపోతల పూర్తయితే మరో 33 వేల ఎకరాలు సాగులోకి రానున్నాయి. సాగునీటి రాకతో ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారింది. దీంతో ఓటర్లు మళ్లీ బీఆర్ఎస్‌కే జై కొట్టనున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

*- గద్వాల, అక్టోబర్ 31*



గద్వాల పట్టణ వ్యూ

# కాంగ్రెస్ కోటకు బీటలు

- 2018 ఎన్నికల్లో చెక్‌పెట్టిన బీఆర్ఎస్
- బండ్ల గెలుపుతో కుటుంబ పాలనకు స్వస్తి
- నాలుగున్నరేండ్లలో రూ.1,044 కోట్లతో నియోజకవర్గంలో ప్రగతి పరుగులు
- గులాబీ జెండాకు అండగా ఓటర్లు
- మళ్లీ గెలుపు తథ్యమంటున్న విశ్లేషకులు

IV